కథ

# నేలమీది తారక

అప్పటిదాకా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం తగ్గుముఖం పట్టింది. ఆకాశంలో అక్కడక్కడా నక్షత్రాలు మినుకు మినుకు మంటున్నా సన్నగా తుంపర పడుతూనే వుంది.

వంటావిడ తెచ్చిన చిక్కని యాలక్కాయ టీ కప్పులోకి వంచి చైతన్యకు అందించాను. అప్పటి దాకా మహిత గురించి మాట్లాడుకున్నందున వాతావరణం బరువుగా ఉంది.

చైతన్య కప్పునందుకుని కిటికీలోంచి బయటకు చూస్తూ నిలబడ్డాడు.

విశాలమైన మా డాబా మీద దక్షిణం వైపుకి ఏరికోరి కట్టించానా గది. కొబ్బరి చెట్ల ఆకులు కిటికీలోంచి తొంగి చూస్తుంటాయి. ఒక వైపు రాధామనోహరాలూ, మరో వైపు మాలతీలత పోటీలు పడి సువాసనలు వెదజల్లుతుంటాయి. అందునా ఇలాంటి వర్షం పడిన వేళల్లో సన్నని సువాసనలు బరువైన గాలితో చల్లగా గదిలోకి వస్తూంటే నాకెంతో ఉల్లాసంగా వుంటుంది.

గదిలో ఒక డబల్‌కాట్, టేబుల్, రెండు కుర్చీలు, ఓ మూల పుస్తకాల అల్మైరా, దాని మీద ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన సరస్వతీ విగ్రహమూ ఉన్నాయి. గది మొత్తానికి కిటికీ ఫస్టు మార్కు! ఆ కిటికీ దగ్గర నిలబడితే పంచప్రాణాలు పడగవిప్పి లేచొస్తాయి. తిండి, నీళ్లు లేకపోయినా, ఈ గాలి చాలనిపిస్తుంది.

ఆ కిటికీ దగ్గర చైతన్య నిలబడ్డ దృశ్యం హృద్యంగా ఉంది. గాలికి అలవోకగా నుదుటిపై ముంగురులూ, లాల్చీ-పైజామా మెల్లగా కదులుతూంటే బయటి నుంచి వచ్చే సన్నని వెలుతురు క్రీనీడల్లో చైతన్య ఒక సహజ పెయింటింగ్‌లా వున్నాడు.

బరువైన వాతావరణాన్ని అహ్లాదపరిచే ఉద్దేశంతో "చైతన్యా! అలా ఎంతసేపు నిలబడతావు? ఓ పాట పాడు" అన్నాను, టీ కప్పు పక్కన పెడుతూ.

కొద్ది నిమిషాల మౌనం తరువాత చైతన్య అందుకున్నాడు. "హాయిగ పాడవే తారకా..." అంటూ.

అచ్చం మహిత దిగి వచ్చి పాడినట్టుంది. తేలికవుతుందనుకున్న వాతావరణం మరింత బరువెక్కినట్టు అనిపించింది.

కుర్చీలోంచి లేచి చైతన్య భుజంపై చెయ్యి వేస్తూ- "చాలా చక్కగా పాడావు. నీకు తెలుసో మీ అమ్మకి ఈ పాటంటే ప్రాణమని?" అన్నాను.

నా ప్రశంసను స్వీకరిస్తున్నట్టు చిరునవ్వు నవ్వి, "మావయ్య చెప్పాడాంటీ. ఎటొచ్చీ అమ్మ ఎలా పాడేదో నాకు తెలియదు" అన్నాడు చైతన్య కాస్త గద్గదికంగా.

హడావిడిగా ప్రవేశించిన శ్రీహరి రాకతో మా కబుర్లకి అంతరాయం కలిగింది. నవ్వుతూ, నవ్విస్తూ పది మంది పెట్టు ఆయన.

"సరే, ఈ అబ్బాయిని కూడా నీ భావుక సమాధిలోకి తీసుకొచ్చావా? ఇక అయినట్టే! రావోయ్ చైతన్యా! కుర్రాడివి. నీకివన్నీ ఏమిటి? టీవీ చూస్తూ వేడి వేడి భోజనం చేద్దాం. నీ పేరు చెప్పి మా వంటావిడ చేసిన స్పెషల్స్ కొన్నయినా నీకు దక్కాలంటే, నా మాట విను" అని ఊదరగొట్టేసి కిందకి దారి తీసారు.

చల్లని వాతావరణంలో, వేడి వేడి భోజనం కాస్త ఎక్కువే పట్టించామందరం. చైతన్య "ఆంటీ పొద్దున్నే లేపండి ప్లీజ్. ఎట్టి పరిస్థితుల్లోనూ రేపు బయలుదేరాలి" అని ఆవులిస్తూ గెస్ట్‌రూమ్ వైపు దారి తీశాడు.

వంటింటిని ఓసారి పర్యవేక్షించి, టీవీ చూస్తున్న శ్రీవారి పక్కన సోఫాలో చతికిలబడ్డాను.

"చైతన్య రాక నాకెంతో తృప్తిగా వుందండీ. ఈ విషయంలో నేను మీకెంతో రుణపడి ఉన్నాను" అన్నాను.

మాటా పలుకూ లేదు. ఎంతైతే మాత్రం కాంప్లిమెంట్‌ని అలా స్వీకరించెయ్యడమేనా! అలా అని చూద్దును కదా, మనిషి సన్నగా గుర్రు కొడుతూ కూర్చునే నిద్రపోతున్నారు. పాపం టీవీ, పిచ్చి పీనుగులా వాగేస్తోంది. నవ్వుకుని టీవీ ఆఫ్ చేసి ఆయనకో తలగడా అమర్చి పడుకోబెట్టాను. మధ్యలో మెలకువ వచ్చి తనంతట తాను లేవవలసిందే తప్ప, ఇలా పడుకున్నప్పుడు ఆయన్ను లేపడం బ్రహ్మ తరం కూడా కాదు.

మనసుకి ఎంతో ఆనందంగా ఉండడం వలన కాబోలు నిద్ర రావడం లేదు. మెల్లగా నా గదిలోకి నడిచాను.

వాన పూర్తిగా వెలిసింది. నక్షత్రాలు కూడా చాలా వచ్చాయి. తడిసిన కొబ్బరాకుల చాటు నుంచి చందమామ స్వచ్ఛంగా కనిపిస్తున్నాడు.

మెల్లగా టేప్‌లో బిస్మిల్లాఖాన్ షహనాయ్ ఆన్ చేసి పడక్కుర్చీలో తనువునీ, గతంలోకి మనసునీ జారవిడిచాను.

మహిత నా ప్రాణ స్నేహితురాలు, క్లాస్‌మేట్. చురుకైనది, తెలివైనదీ అయిన మహిత అందంలో అపురూప సుందరి కాదు, కానీ అందాన్ని మించిన ఆకర్షణ అందరినీ ఆకట్టుకునేది.

శివరాం, మహిత కవలలు. తను మహితను అన్ని విధాలా సపోర్ట్ చేస్తూ ప్రాణంలో ప్రాణంగా చూసుకునేవాడు. వాళ్ల నాన్నగారు మా ఊరిలో చెప్పుకోదగ్గ ధనవంతుల్లో ముఖ్యమైన వారు.

మహిత, శివరాంలను ఆదర్శ అన్నా చెల్లెళ్లని మేం సినిమాల్లో అన్నాచెల్లెళ్ల పాటల్తో వాళ్లని ఉడికిస్తూ ఉండేవాళ్లం.

మహిత చురుకైనదైనా చాలా సున్నితంగా ఆలోచించేది. కవితలు, పాటలు అంటే ప్రాణం పెట్టేది. ముఖ్యంగా 'మెరుపులు పూవుల దండగా...' అనే పాట చాలా ఇష్టపడేది. ఏమాత్రం అవకాశం వచ్చినా మొదట్లోనో, చివర్లోనో ఈ పాట పాడందే మహిత కచేరీ పూర్తయ్యేది కాదు.

ఇంట్లో గారాలపట్టి కావడాన పొంగిన పాల మీద నీళ్ల చుక్క చల్లకుండా పెరిగింది. "స్పర్ధయా వర్ధతే విద్యా" అని చదువులో పోటీదారులం కావడం వలన కలిశాం తప్ప మహితవీ నావీ పూర్తిగా భిన్నాభిప్రాయాలు. అయినా ఇద్దరం ప్రాణస్నేహితులుగానే మెలిగేవాళ్లం.

నేను కాస్త స్వతంత్రం తీసుకుని తనలో నాకు నచ్చని విషయాలను ఖండిస్తున్నా మహిత ఏమీ అనుకునేది కాదు. ఎన్నని ఏం లాభం?

'స్టూడెంట్స్ డే'కి మహిత పాడిన పాటకి ఆర్కెస్ట్రా ఇచ్చిన రవితో ప్రేమలో పడ్డప్పుడు నేనేమీ చేయలేకపోయాను.

రుమలూ, అభిరుమలూ కలిసినంత మాత్రాన



జీవితాలు కలుస్తాయనుకోవడం సరికాదని . నా అభిప్రాయం (వాదన). భారతీయ వివాహాలలో జీవితాలు కలవడం అనేది ఓ లాటరీ అని మనిషి జీవితం మనసుని బట్టి మార్చుకోగలమని మహిత ధీమా.

శివరాం ఏ విషయమూ చెప్ప లేదు.

''మహీ! నీకు ఎలా మంచిదనిపిస్తే అలా చెయ్యి. నా ప్రాణమున్నంత వరకు నీకు తోడుంటా'' అన్నాడు.

''శివా, ఇది జీవితం. అడుగేస్తే ముందుకేగానీ వెనక్కు తియ్యలేం. వయసు ప్రేమలో మహిత గుడ్డిదయినా నీ సోదర ప్రేమ గుడ్డిదయితే అందరి జీవితాలపై ప్రభావం వుంటుంది. ఈమధ్యనే మీ నాన్నగారు పోయిన దుఃఖంలో వుందని తను ఏదడిగితే అది రైటనడం కాదు నీ బాధ్యత. తను నాలుగు కాలాల పాటు సుఖంగా వుండేలా ముందు చూపుతో ఆలోచించు. రవి ఆర్టిస్టు. గాయకుడు. యూనియన్ లీడరు.

అంతవరకు నాకు ఏ అభ్యంతరం లేదుకానీ అతనిది చంచల స్వభావం అని నా అభిప్రాయం. నా పరిశీలనకు అందిన విషయాలను చెప్పి హెచ్చరించాను. అరుంధతినీ, దీపనిర్వాణ గంధాన్ని కన్నదో లేదో మూర్కొన్నదో లేదో తెలియదుగానీ, మహిత మిత్ర వాక్యాన్ని మాత్రం పెడచెవిన పెట్టింది.

నా అంచనా తప్పుకాలేదు. కృష్ణశాస్త్రి నిః ర్పులూ, తిలక్ కవితలూ మహిత ఆస్తికోసం వే గాలాలుగా నిరూపించబడగానే మహిత నిర్వి రాలైంది.

రవి కళ్లల్లో కళ్లు పెట్టి కలలు పండించిన తన పెళ్లయ్యాక కేవలం వంటింటి ఆడదిగా చూడ మహిత జీర్ణించుకోలేకపోయింది. భావగీతా పాడుకుంటూ రాగాల అంచుల్లో అనురాగ అందాలను ఆస్వాదించిన మహిత రాగా రోగంగా, కలల అలలపై తేల్చే కవిత్వాన్ని, కూడ గుడ్డ పెట్టని సోమరి జాడ్యంగా తిట్టే భర్త ఊహల్లో కూడా భరించలేకపోయింది.

తాగి వచ్చి బూతులు తిట్టి రచ్చ చేసే వాళ్ల

దొమ్మరి గుడిసెలకు పరిమితం అనుకుంది తప్ప పతనానికి, అంతస్థు, చదువు అడ్డురావని భావించలేకపోయింది.

మహితను గమనిస్తూనే ఉన్న శివ, ''చెప్పు చెల్లాయ్! రవిని నాలుగు ఉతికెయ్యమంటావా? జైల్లో పారెయ్యమంటావా?'' అంటూ తండ్రి లేకపోయినా తనున్నానన్న ధైర్యం కలిగిస్తూ మాట్లాడే



వాడు. చైతన్య మూడు నెలల పిల్లవాడిగా ఉన్నప్పుడు రవి పెట్టే బాధలు భరించలేక రవిని తను బాధలు పెట్టే ప్రసక్తే లేక విడాకులు తీసుకుంది మహిత.

**నండూరి అన్నపూర్ణ**

ఒంటరిదై, ఆలోచనలనే కందిరీగల రొ భరిం చలేక టెలిఫోన్స్‌లో జాబ్‌లో చేరింది. పై మనిషి కొంచెం తేరుకున్నట్టుగానే ఉంది. నాకు ళ్లయి ఢిల్లీ వెళ్లిపోవడం వలన మహితకు రమ య్యాను. అప్పుడప్పుడూ ఉత్తరాలు సుకుం టుండే వాళ్లం. తన గురించి కన్నా చైతన్య రించి తను కనే కలలూ, వాడి అల్లరే ఎక్కువగా సేది మహిత.

హఠాత్తుగా ''మహిత ఎక్స్‌పైర్డ్!'' అన్న టెలిగ్రాం అందుకుని నిర్ఘాంతపోయాను.

నిండు నెలలతో వుండి, ప్రయాణం ప్ర ాదక రమని డాక్టర్లు హెచ్చరించడం వలన వె ేకపో యాను.

కొన్నాళ్లకి శివరాం మహిత రాసిన ఆ ఉత్త రాన్ని నాకు పోస్ట్ చేశాడు. దాంతో ాటు ''మైథిలీ! నీ మాట వినలేదని కోపమా? హిత నన్ను ఒంటరిని చేసి వెళ్లిపోయింది. నీతో ఎన్నో చెప్పుకోవాలని ఎంతో ఎదురుచూశాను.

నువ్వు వచ్చి, మహిత అలా నిండు నూ జీవి తాన్ని బలిచేసుకోడానికి నువ్వే కారణం అ ిట్టి ఉంటే నాకు కాస్త ఊరటగా వుండేది. వ్వు ఎందుకు రాలేదో తెలియదు. మహిత సిన ఆఖరి ఉత్తరం నీకు పంపిస్తున్నాను. ఈ ి నీ మాట తప్పక వింటాను. ఏం చెయ్యమ ావో చెప్పు'' అని రాశాడు.

కళ్లు కాలవలవుతుండగా మహిత త్తరం విప్పాను.

''అన్నాయ్! పుష్పవిలాపం మధురంగా ాడు కుంటూ పూలు గుచ్చుకునే ఆడవాళ్లూ ధుర ప్రణయం పేరిట జుగుప్సాకర చేష్టలను వ్య రిచే మగవాళ్లూ ఉన్న ఈ లోకం నాకు అర్థం వట్లే దురా! భావదారిద్ర్యం ఎరగని దాన్ని. భా ాలను అందమైన మాటల మల్లెచెండ్లుగా, జా ాల లుగా పంచటమే ఎరిగిన నాకు, నా ాట మాటనూ తప్పుగా ఎంచడమూ వ టల ఈటెలూ, వాగ్బాణాలూ చేసే గాయాలను రిం చడం చేతకావడం లేదు.

నాకంటే కేవలం అరగంట ముందు పుట్టిన వాడివైనా నన్ను అన్ని విధాలా ఆదుకున్న నీకు జన్మజన్మలకీ కృతజ్ఞురాలిగా ఉంటాను. రవికి విడాకులు ఇయ్యగలిగాను కానీ, ఎటు చూసినా ఈ రవి కిరణాలే ఉన్న సమాజం నన్ను వెక్కిరి స్తోంది. జీవన్మృతురాలిగా కన్నా మృతజీవనిగా ఉండడమే కరెక్టనిపిస్తోంది.

నేను పిరికి దానిని కాదు. చాలా ధైర్యం చేసి ఈ లోకం నుంచి వెళ్లిపోతున్నాను. నాకన్ని విధాలా సపోర్టిచ్చిన నీకు చైతన్య బాధ్యత కూడా అప్పగిస్తు న్నాను. నన్ను క్షమించు. ఒక్క విన్నపం. చైతన్యను కవిత్వానికి, కళలకు దూరంగా ఉంచు''

అలా, ''సరసీ సౌధము చేరగా...'' చుక్కల లోకానికి రెక్కలు లేకుండానే ఎగిరిపోయింది మహిత.

నేను శివ ఉత్తరానికి కూడా కొన్ని కుటుంబ చికాకుల వలన జవాబివ్వలేకపోయాను. తరవాత్త రవాత నాకు వాళ్లెవరి గురించీ తెలిసే అవకాశం లేకపోయింది.

సరిగ్గా వారం క్రిందట శ్రీవారు క్యాంప్‌కెళ్లిన ప్పుడు ట్రైన్‌లో శివ కనపడితే గుర్తుపట్టి పలకరిం చారుట.

శివ చాలా ఆనందపడి చైతన్య వైజాగ్‌లో మెడి సిన్ నాలుగవ సంవత్సరం చదువుతున్నాడని అడ్రస్ ఇచ్చారుట. ఈయన క్యాంప్ నుండే చైతన్య అడ్రస్‌కి నేను రాసినట్టు, నేను మీ అమ్మ క్లాస్‌మే ట్‌ని. నీకు అమ్మలాంటి దానిని. నిన్ను చూడాలని వుంది. ఫలానా తారీకుకి రమ్మంటూ మా అడ్రస్ ఇస్తూ ఉత్తరం పోస్ట్ చేసి ఇంటికి వచ్చారు.

చైతన్య వాళ్లమ్మ కాలేజీ రోజుల నాటి ఒక డైరీలో చాలా చోట్ల నా పేరు చూసి నన్ను చూడా లని ఎంతో అనుకుంటున్నాడుట. ఈయన ఉత్తరం చూడగానే ఆఘమేఘాల మీద వచ్చాడు.

అదిగో, అలా ఈ ఉదయం ఈయన కోసం వచ్చిన కుర్రాడెవరో అని నేను చైతన్యని హాలులో కూర్చుండబెట్టేసి నా పని చూసుకుంటుండిపో యాను. మరో అరగంటలో క్యాంప్ నుంచి దిగి, కాఫీ తాగుతూ, ''నీకోటిస్తే నాకేమిస్తావు?'' అని నన్ను ఆట పట్టించి ఊరించి, ఊరించి చైతన్యను పరిచయం చేశారు.

నేనెంతో అబ్బురపడ్డాను. అంతకు మించి ఆనందపడ్డాను. మావారు ఏర్పరచిన పరిచయం తీరుకి ముచ్చటపడ్డాను. ఆయన ఆఫీసుకి వెళ్లిన దగ్గర నుంచి నేనూ చైతన్యా ఆ గత కాలపు స్మృతుల వెల్లువలో చిత్తుగా తడిసిపోయాం.

చైతన్య చాలా నిదానస్తుడు. లోతైన మనిషి అని పించాడు. చదువువల్ల వచ్చిన సంస్కారం, జన్మతః వచ్చిన అందచందాలతో ఎదుటి మనిషిని ఆకర్షింప చేయగల కళ వుంది. పాటలూ, ఆటలూ అన్నీ కావాలిట.

''ఇది కాంపిటీటివ్ వరల్డ్ ఆంటీ, వియ్ షుడ్ బీ జాక్ ఆఫ్ ఆల్ ట్రేడ్స్'' అన్నాడు. తన గురించి చెప్పుకుంటూ, మరీ మరీ చెప్పించుకు విన్నాడు వాళ్ల అమ్మ కబుర్లు. తన వాటం చూస్తే- శివ, మహిత గురించి ఎక్కువ చెప్పలేదనిపిస్తోంది. చిన్న ప్పటి నుంచీ హాస్టల్స్‌లోనే చదివాడట. మావయ్యని చాలా ఎడ్మయిర్ చేస్తాడు.

నిద్దరొస్తున్నట్టు అనిపించి మెల్లగా టేప్ ఆఫ్ చేసి కిందకి నడిచాను. బెడ్‌రూం వైపు అడుగేస్తూ ఒక్కసారి గెస్ట్‌రూం కర్టెన్ ఒత్తిగించి చైతన్య వంక చూశాను.

చక్కగా ఆదమరచి నిద్రపోతున్నాడు.

రాత్రి భోజనాల దగ్గర వాళ్లమ్మ ఆఖరి కోరి కను ప్రస్తావించినప్పుడు చిరునవ్వు నవ్వుతూ ''భావుకత ఉండడం, కళాకారులు కావడం తప్పు కాదాంటీ? ఎటొచ్చీ ఏ గిన్నెలోది ఎప్పుడు ఎంత వడ్డించుకోవాలో మనకు తెలియాలంతే!'' అంటూ చల్లని, తెల్లని పెరుగు వడ్డించుకున్న విషయం గుర్తొచ్చింది.

మురిపెంగా చూసి మెటికలు విరుస్తూ అనుకు న్నాను- ''మహీ! నీ కొడుకు నేల మీది తారకే!''

★



